

ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా

సోమవారం 20 జూలై 2026 | పేజీలు : 10


## అమ్మవారి కటాక్షంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి



**వేములవాడ, జూలై 19(విజన్ ఆంధ్ర బ్యూరో):**

ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణంలో భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించిన ఉత్సవాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. రెడ్డి సంక్షేమ సంఘం, వేములవాడ పట్టణ ఆర్యవైశ్య సంఘం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల వేడుకలకు హాజరైన ఆయన అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అమ్మవారి దయాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, రైతులకు అనుకూల వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని ఆకాంక్షించారు. ఆషాఢ బోనాల వంటి సంప్రదాయ ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మిక వారసత్వానికి ప్రతీకలని పేర్కొన్నారు. భక్తుల సమిష్టి భాగస్వామ్యంతో నిర్వహించే ఈ వేడుకలు సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, ఆధ్యాత్మిక చైతన్యాన్ని మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఓదెల స్టేషన్ లో సౌకర్యాలు కల్పించి,అభివృద్ధి చేయాలని వినతి..

**ఓదెల రైల్వేస్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ గా అభివృద్ధి చేయాలని కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి కి వినతి పత్రం అందజేసిన తాటికొండ కృష్ణమాచారి**



**పెద్దపల్లి జిల్లా ఓదెల జులై 19,(విజన్ ఆంధ్ర)**

పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని ఓదెల రైల్వేస్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ గా అభివృద్ధి చేయాలని ఆదివారం కాచిగూడ లో కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి నివాసంలో ఓదెల గ్రామానికి చెందిన తాటికొండ కృష్ణమాచారి,తాటికొండ వెంకటేశ్వర్లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణమాచారి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలోని ఓదెల రైల్వేస్టేషన్ లో బుకింగ్ సౌకర్యాలు,ఇతర సౌకర్యాలు లేక రైల్వేస్టేషన్ కు వచ్చే భక్తులకు,సమీప మండలాల్లోని భక్తులకు, గ్రామాల్లోని ప్రజలకు ఇబ్బంది కరంగా ఉందన్నారు. పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రంగా ప్రసిద్ధి గాంచిన శ్రీ ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయానికి వచ్చే భక్తుల, గ్రామ ప్రజల సౌకర్యార్థం మరిన్ని ఎక్స్ ప్రెస్ రైలు ఆపాలని,అంతేకాక ఓదెల రైల్వేస్టేషన్ ను అమృత్ భారత్ స్టేషన్ గా అభివృద్ధి చేయాలని వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు.

### పరిశుభ్రతకు అద్దం...

# పట్టాల్సిన చోటే నిర్లక్ష్యమా

- ⇨జగిత్యాల సమీకృత కలెక్టరేట్ ప్రాంగణంలో
- ⇨చెత్త పేరుకుపోవడంతో ప్రజల అసంతృప్తి

**జగిత్యాల, ఆర్ సి జూలై 18:(విజన్ ఆంధ్ర )**

జగిత్యాల సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలో పరిశుభ్రత లోపం కనిపిస్తోంది. కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చెత్త బుట్టల పక్కనే కాగితాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఇతర చెత్త పేరుకుపోవడంతో వివిధ







మిగతా 2 లో..

## సమష్టిగా నిలబడదాం...

# ఎల్‌నినోను ఎదుర్కొందాం..



- ⇨రైతులు, ప్రజలను కాపాడుకుందాం..
- ⇨వార్డు మెంబరు సర్పంచి నుంచి ఎంపీ వరకు..
- ⇨పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి అధికారి
- ⇨అధికారి బాధ్యత తీసుకోవాలి.
- ⇨తాగునీటికి ఇబ్బందులు రాకుండా ప్రణాళికాలు రచించాలి..
- ⇨రైతులు, ప్రజలను కాపాడుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం..
- ⇨కరీంనగర్‌లో ఉమ్మడి జిల్లా సమీక్షలో జిల్లా ఇన్చార్జి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ⇨ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సుదీర్ఘంగా చర్చ..
- ⇨హాజరైన మంత్రులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్..
- ⇨ప్రభుత్వ విప్ లు ఆది శ్రీనివాస్, విజయ రమణారావు, ఎమ్మెల్యేలు
- ⇨పాల్గొన్న ఉమ్మడి జిల్లా కలెక్టర్లు సిపి, ఎస్పీలు, అధికారులు

మిగతా 2 లో..

**కరీంనగర్, (విజన్ ఆంధ్ర బ్యూరో ఉమ్మడి జిల్లా) జూలై 19:**

ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు, ప్రజలను కాపాడేందుకు ప్రభుత్వ యంత్రాంగం మొత్తం మిషన్ మోడ్‌లో పనిచేయాలని వ్యవసాయ శాఖ

# సమష్టిగా నిలబడదాం...
# ఎల్‌నినోను ఎదుర్కొందాం..

(మొదటి పేజీ తరువాయి..)

మంత్రి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. వార్డు సభ్యుడి నుంచి ఎంపీ వరకు, పంచాయతీ కార్యదర్శి నుంచి జిల్లా కలెక్టర్ వరకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఈ ప్రకృతి విపత్తును ఎదుర్కోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధుల సూచనలు పాటిస్తూ ముందుకు సాగాలన్నారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశానికి మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, చింతకుంట విజయరమణారావు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, మక్కాన్ సింగ్‌సంజయ్ కుమార్, గంగుల కమలాకర్, కల్వకుంట్ల సంజయ్, మేయర్లు, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్రమోహన్, ఉమ్మడి జిల్లాలోని కలెక్టర్లు, సీపీలు, ఎస్పీలు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.సమావేశంలో ఎల్‌నినో ప్రభావం దృష్ట్యా జిల్లాలో ప్రాజెక్టుల నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, తాగునీటి సరఫరా, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటల ప్రోత్సాహం, విద్యుత్ సరఫరా, రైతులకు అవగాహన కార్యక్రమాలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు కార్యాచరణ ప్రణాళిక తీసుకుంటున్న చర్యలను సమావేశంలో వివరించారు.జిల్లాల కలెక్టర్లు సిపి ఎస్పీలు వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు ఇరిగేషన్ భూగర్భ జలాలు, విద్యుత్తుతోజిల్లా స్థాయి అధికారులకుకీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా విపత్కర పరిస్థితులు నెలకొన్నాయని, తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలపై కూడా ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో వర్షపాతం ఆశించిన స్థాయిలో నమోదుకాకపోవచ్చని, అందువల్ల ముందస్తు చర్యలే ప్రజలను రక్షిస్తాయని పేర్కొన్నారు.గ్రామ గ్రామాన రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను మళ్లించాలని అధికారులను ఆదేశించారు. ఆయిల్‌పామ్‌తో పాటు కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, ఉద్యాన పంటల సాగును నేల స్వభావానికి అనుగుణంగా ప్రోత్సహించాలని సూచించారు.ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని తెలిపారు. గ్రామసభలు, రైతు వేదికలు, రైతు నేస్తం కార్యక్రమాల ద్వారా ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు.

తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని, నీటి వినియోగంలో పొదుపు పాటించేలా ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. వ్యవసాయ, ఇరిగేషన్, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖ అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ జిల్లా కలెక్టర్లకు సమాచారం అందించాలని చెప్పారు.రాష్ట్రంలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ తగ్గుతున్నాయని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మేజర్, మీడియం, మైనర్ ఇరిగేషన్ వ్యవస్థలపై ఉమ్మడి జిల్లా స్థాయిలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ప్రజలకు వాస్తవ పరిస్థితులను వివరించాలని సూచించారు.రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ఇప్పటికే తొమ్మిది రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతు భరోసా కింద విడుదల చేసిందని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఈ విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కోగలమని పేర్కొన్నారు."రైతులు, ప్రజలను కాపాడుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అందరం సమిష్టిగా నిలబడి, మిషన్ మోడ్‌లో పనిచేసి ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమిద్దాం" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు.




## పరిశుభ్రతకు అద్దం... పట్టాల్సిన చోటే నిర్లక్ష్యమా

(మొదటి పేజీ తరువాయి..)

పనుల కోసం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.జిల్లా పరిపాలనకు కేంద్రంగా ఉన్న కలెక్టరేట్‌కు ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వస్తుంటారు. అలాంటి కీలక ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలోనే పరిశుభ్రత సరిగా లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. చెత్త బుట్టలు ఏర్పాటు చేసినప్పటికీ వ్యర్థాలను సకాలంలో తొలగించకపోవడంతో ఆవరణ అపరిశుభ్రంగా కనిపిస్తోంది.ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రత విషయంలో ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన అవసరం ఉందని పలువురు. అభిప్రాయ పడుతున్నారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, పరిశుభ్రత నిర్వహణను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## కేజీవీల్స్ రోడ్లు ధ్వంసం.....

### - రోడ్లు ధ్వంసం అవుతున్నా పట్టించుకోని అధికారులు....

**రుద్రంగి, జూలై 19( విజన్ ఆంధ్ర ):**
గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా మెరుగైన రవాణ సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం తారు రోడ్డు వేస్తే కొందరు స్వప్రయోజనాల కోసం రోడ్లపై కేజీవీల్ ట్రాక్టర్లు నడుపుతూ రోడ్లను ధ్వంసం చేస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో రోడ్లన్ని ధ్వంసం అయి వాహనాలు అదుపుతప్పి గాయాలపాలవుతున్నామని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రుద్రంగి మండల కేంద్రంలోని దసరనాయక్ తండా బీట్ రోడ్డు, మానాల వరకు బీట్ రోడ్డు, మానాల రింగు రోడ్డులో కొందరు వ్యక్తులు వారి నాట్ల సమయంలో యధేచ్చగా కేజీవీల్స్ వేసుకొని తిరుగుతున్నారు. దీంతో రోడ్లు ధ్వంసం అవుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. మానాల, మానాల -రింగు రోడ్డులో కేజీవీల్స్ తిరగడంతో ధ్వంసం కాగా మరల బీట్ రోడ్డు వేశారు. అయినప్పటికి కొందరు వ్యక్తులు యధేచ్చగా కేజీవీల్స్ వేసుకొని తిరగడంతో గుంతలు పడి రాళ్లు తేలడంతో వాహనాలు అదుపుతప్పి కింద పడుతున్నాయని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి కేజీవీల్ ట్రాక్టర్లు రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## తల్లిని కోల్పోయిన నలుగురు ఆడబిడ్డలకు మేడిపల్లి సత్యం భరోసా

**మల్యాల, జూలై 19 (విజన్ ఆంధ్ర):**



మల్యాల మండలంలోని తక్కళ్ళపెల్లి గ్రామానికి చెందిన నిరుపేద మహిళ కనక శారద ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. భర్త బ్రతుకుదెరువు కోసం దుబాయ్‌లో ఉండటంతో, తల్లి మరణంతో ఆ నలుగురు ఆడపిల్లలు దిక్కుతోచని స్థితిలో పడ్డారు.?ఈ విషయం తెలుసుకున్న చొప్పదండి శాసనసభ్యులు, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం ఆ పిల్లలను ఓదార్చి, తానున్నానంటూ భరోసా ఇచ్చారు. అందులో భాగంగానే నేడు బాధిత కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే, మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యుల సహకారంతో లక్ష రూపాయల నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. తల్లిని కోల్పోయి ఇబ్బందుల్లో ఉన్న ఆ నలుగురు ఆడబిడ్డలను అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో వారి ఉన్నత చదువుల బాధ్యతతో పాటు, వారికి ఎలాంటి అవసరం వచ్చినా కాంగ్రెస్ కుటుంబం అండగా ఉంటుందని స్పష్టం చేశారు.?ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, ప్రముఖ నాయకులు బద్దం తిరుపతిరెడ్డి, దారం ఆది రెడ్డి, ముత్యం శంకర్, గుర్రం విజయ్, నేరెళ్ల సతీష్ రెడ్డి, గుర్రం శ్రీకాంత్, మ్యాక లక్ష్మణ్, దిండు ప్రవీణ్, పాపారావు, మరాఠీ లక్ష్మీ నారాయణ, మరాఠి సత్తయ్య, నల్గొండ సురేష్, అంజిరెడ్డి, వెంకటేష్ తదితర కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వనభోజనాలు-- గోరింటాకు కార్యక్రమం

**మేడిపల్లి/భీమారం, జులై 19 (విజన్ ఆంధ్ర) :**
భీమారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా తాటిపల్లి గోశాల ఆవరణలో ఆషాఢ మాస వనభోజనాలు, గోరింటాకు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య కుటుంబాలు హాజరయ్యారు. మహిళలు సంప్రదాయబద్ధంగా గోరింటాకు పెట్టించుకుని ఆషాఢ మాస విశిష్టతను చాటగా, చిన్నారులు, యువత వివిధ సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం అందరూ కలిసి వనభోజనాలు ఆరగిస్తూ పరస్పర ఆత్మీయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, మండలంలోని అన్ని ఆర్యవైశ్య కుటుంబాలు ఐకమత్యంతో కలిసి ఉండాలని, శుభకార్యాలు, ఆపద సమయాల్లో ఒకరికొకరు అండగా నిలవాలని, ఇలాంటి కార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు అల్లాడి మునీందర్, రాము గుప్తా అల్లాడి, గజవాడ లక్ష్మి, నారాయణ లతో పాటు నూతన కమిటీ సభ్యులు మంచాల రాము, తనుగుల కిరణ్, మంచాల సురేష్, మంచాల కిషన్, కమిటీ సభ్యులు, మండలంలోని వివిధ గ్రామాల ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



### ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన

# రెండో ఏఎన్ఎంల జీవితాల్లో చీకట్లు..

**=సమాన పనికి సమాన వేతనం ఎక్కడ?**

**=పర్మినెంట్ చేస్తామన్న ప్రభుత్వాల మాటలు ఉత్తయేన?**

**=కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు.. అయినా ప్రభుత్వాల నిర్లక్ష్యం**




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై-19(విజన్ ఆంధ్ర )**

రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న రెండో ఏఎన్ఎంల పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. 2008లో నియామకాలు జరిగినప్పటి నుంచి నేటి వరకు 16 ఏళ్లుగా అదే రూ.10 వేల వేతనంతోనే విధులు నిర్వహిస్తున్నామని చాలీచాలని వేతనాలతోనే విధులు నిర్వహిస్తూ కుటుంబాలను పోషించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రెండో ఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వేతనాలు సరిపోవడం లేదని విన్నవించడంతో రూ.10 వేల వేతనం పెంచారని, అప్పటి నుంచి ఇప్పటి వరకు అదే వేతనంతో విధులు నిర్వహిస్తున్నామని వారు చెబుతున్నారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర ధరలు, కుటుంబ ఖర్చులు, పిల్లల చదువులు, వైద్య ఖర్చుల నేపథ్యంలో ఈ వేతనం తమకు ఏమాత్రం సరిపోవడం లేదని వాపోతున్నారు.

***-మొదటి ఏఎన్ఎంలతో సమానంగా విధులు.. వేతనాల్లో మాత్రం వ్యత్యాసం***

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మొదటి ఏఎన్ఎంలతో సమానంగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ, వేతనాల్లో మాత్రం భారీ వ్యత్యాసం ఉందని రెండో ఏఎన్ఎంలు అంటున్నారు. వైద్యులు, స్టాఫ్ నర్సులు చేయాల్సిన అనేక పనులను కూడా తమపై మోపుతున్నారని ఆరోపిస్తున్నారు. రాత్రి వేళల్లో డ్యూటీలు, అత్యవసర సేవలు, రోగుల సంరక్షణ, ప్రసవ సేవలు, ఆరోగ్య కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి ఆరోగ్య సేవలు వంటి అనేక బాధ్యతలను నిర్వర్తిస్తున్నామని చెబుతున్నారు.అయితే తమ శ్రమకు తగిన గౌరవం, వేతనం మాత్రం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే నిబంధన ఉన్నప్పటికీ తమ విషయంలో మాత్రం అది అమలు కావడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

***– కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి సేవలు***

2020లో కరోనా మహమ్మారి సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా బాధితులకు సేవలు అందించామని రెండో ఏఎన్ఎంలు గుర్తు చేస్తున్నారు. కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, తమ ప్రాణాలను పణంగా పెట్టి కరోనా బాధితులకు వైద్య సేవలు అందించామని చెబుతున్నారు.కరోనా సమయంలో ఫ్రంట్‌లైన్ వారియర్స్‌గా తమను కొనియాడిన ప్రభుత్వాలు, ఇప్పుడు తమ సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాటల్లో ప్రశంసలు, హామీలు తప్ప తమ జీవితాల్లో మాత్రం ఎలాంటి మార్పు రాలేదని అంటున్నారు.

***– పర్మినెంట్ చేస్తామన్న హామీలు.. ఏళ్లుగా ఎదురుచూపులే***

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలం నుంచి తమను పర్మినెంట్ చేస్తామని పలువురు ముఖ్యమంత్రులు హామీలు ఇచ్చారని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా అదే హామీలు కొనసాగాయని రెండో ఏఎన్ఎంలు చెబుతున్నారు. ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ వ్యవస్థను తొలగిస్తామని, శాఖల వారీగా ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తామని పలుమార్లు చెప్పినా ఇప్పటి వరకు తమకు న్యాయం జరగలేదని వాపోతున్నారు.గత ప్రభుత్వాల హయాంలో పలుమార్లు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, వినతిపత్రాలు సమర్పించినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని చెబుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తమ సమస్యలను పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని అంటున్నారు.

***-సౌకర్యాలు లేక.. భయాందోళనల మధ్య విధులు***

అనేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సరైన మౌలిక వసతులు లేవని, రాత్రి వేళల్లో విధులు నిర్వహించే సమయంలో భద్రతపై ఆందోళన కలుగుతోందని రెండో ఏఎన్ఎంలు చెబుతున్నారు. అనేక చోట్ల సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో లేకపోవడం, రాత్రి సమయంలో భద్రతా సిబ్బంది లేకపోవడం వల్ల భయాందోళనల మధ్య విధులు నిర్వహించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

తమపై ఉన్నతాధికారుల ఒత్తిడి, వేధింపులు ఉన్నాయని, సమస్యలను ఎవరికి చెప్పుకున్నా న్యాయం జరగడం లేదని అంటున్నారు. తమ సమస్యలను మీడియా దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేసిన వారిని కూడా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

***-ప్రభుత్వం మాటల్లో కాదు.. చేతల్లో చూపించాలి***

పెద్దపల్లి జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండో ఏఎన్ఎంల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని వారు కోరుతున్నారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయడంతో పాటు, తమను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. కనీసం ఒకటో తరగతి ఉద్యోగుల స్థాయిలోనైనా వేతనాలు, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలు కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ఏళ్ల తరబడి సేవలు అందిస్తున్న రెండో ఏఎన్ఎంల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని, మాటలకే పరిమితం కాకుండా చేతల్లో న్యాయం చూపించాలని వారు కోరుతున్నారు.

## సొంతింటి కలలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - ఇందిరమ్మ ఇంటి నూతన గృహ ప్రవేశానికి హాజరైన వొడితల ప్రణవ్

**హుజురాబాద్ ,జూలై 19,(విజన్ ఆంధ్ర)**

కుల,మతాలకు అతీతంగా కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని ఆ పథకాల ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.ఆదివారం రోజున హుజురాబాద్ మండల పరిధిలోని తుమ్మనపల్లి గ్రామంలో ఎండీ మౌలానా-సలీంబి లబ్ధిదారుని నూతన గృహప్రవేశానికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హాజరయ్యారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లలో లబ్ధిదారులకు ఏ విధమైన పారదర్శకత పాటించి అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు కేటాయించామో రెండవ విడతలో కూడా ఇదే విధానాన్ని అమలు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుహాసిని,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న అర్జున అవార్డు గ్రహీత నాగపూరి రమేష్

**మల్యాల, జూలై 19 (విజన్ ఆంధ్ర):**



జగిత్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ఆదివారం అర్జున అవార్డు గ్రహీత నాగపూరి రమేష్ దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయనకు వేద పండితులు ఆశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శేషవస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు.

**విధుల్లో చేరిన మంగళ వాయిద్య కళాకారులు**

:తెలంగాణ ప్రభుత్వం ఆలయాల్లో ఖాళీ పోస్టులను భర్తీ చేసిన నేపథ్యంలో, కొండగట్టు దేవస్థానానికి నియమితులైన ఇద్దరు మంగళ వాయిద్య కళాకారులు మంగలి సుదర్శన్ బాబు, తిరుమల వెంకట అశోక్ లు నేడు విధుల్లో చేరారు. ఆలయ ఈఓ ఎస్. అంజనారెడ్డి వారికి బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాలతో స్వామివారి నిత్య కైంకర్యాలు, ఉత్సవాల్లో మంగళ వాయిద్యాల నాదంతో ఆలయ శోభ మరింత పెరగనుందని, భక్తులకు సాంప్రదాయ ఆధ్యాత్మిక అనుభూతి కలుగుతుందని ఈఓ తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ




**మల్యాల, జూలై 19 (విజన్ ఆంధ్ర):**

పేద విద్యార్థుల చదువుకు అండగా నిలవాలనే సంకల్పంతో ఫాతిమా నగర్ అడోరేషన్ సొసైటీ శ్లాఘనీయమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సొసైటీ ఆధ్వర్యంలో ముత్యంపేట గ్రామంలోని విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, మరియు రబ్బర్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ జిసా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు విద్యా సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుంచే క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పేదరికం కారణంగా ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదనే ఉద్దేశంతోనే తమ సొసైటీ తరపున ఈ చిన్న సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.ఈ సేవా కార్యక్రమంలో సిస్టర్ జాయిస్, సిస్టర్ లీనా లతో పాటు సంస్థ ప్రతినిధులు మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, మౌనిక, జమున, గంగా మరియు స్థానిక గ్రామస్తులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాల కోసం కప్పతల్లి వేడుకలు

**మల్యాల, జూలై 19 (విజన్ ఆంధ్ర):**

ప్రస్తుత సీజన్‌లో వర్షాలు లేక పంటలు ఎండిపోతుండటంతో, జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలో వరుణ దేవుని కృప కోసం సాంప్రదాయబద్ధంగా కప్పతల్లి వేడుకలు నిర్వహించారు. గ్రామ ఉప సర్పంచ్ కందరి ముత్యం రెడ్డి, రెడ్డి సంఘం అధ్యక్షుడు నేరెళ్ల వినయ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.?గ్రామస్తులు, మహిళలు డప్పు చప్పుళ్లతో వీధుల గుండా ఊరేగింపుగా వెళ్తూ దేవాలయాలకు నీళ్లు పోసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి, రైతులు ఆనందంగా ఉండాలని, ప్రకృతిని శాంతింపజేసేందుకే తరతరాలుగా వస్తున్న ఈ కప్పతల్లి ఆచారాన్ని నిర్వహించినట్లు గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంత శ్రీధర్ రెడ్డి. కాటిపల్లి పెద్ద స్వామి రెడ్డి. కొమ్ముల బాపురెడ్డి. కొమ్ముల కమలాకర్ రెడ్డి. ఏలేటి కిట్టు రెడ్డి. సంత శశిధర్ రెడ్డి. సామ మహేందర్ రెడ్డి. మర్రి ఆనందరెడ్డి. బద్దం మల్లికార్జున్ రెడ్డి. యువకులు. మహిళలు. మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
సోమవారం 20 జూలై 2026

# సత్రాజ్ పల్లి గ్రామంలో ఎల్లమ్మ బోనాలు

## సర్దార్ సర్వాయి పాపన్న యువజన సంఘం.



**వేములవాడ జూలై 19 (విజన్ ఆంధ్ర)**
ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని శాత్రాజుపల్లి లోని ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద సర్దార్ సర్వాయి పాపన్న యువజన సంఘం ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించాము. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు విక్కుర్తి సాయిబాబు గౌడ్ మాట్లాడుతూ. ఈ ఏడాది సకాలంలో వర్షాలు కురవక రైతన్నలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. అప్పు చేసి విత్తనాలు వేసిన రైతు ఆకాశం వైపు ఆశగా చూస్తున్న, పరిస్థితి ఎంతో బాధాకరం. రైతు కష్టం ఫలించి, పొలాలు పచ్చని పంటలతో కళకళలాడాలని, ప్రతి రైతు ఇంట్లో ఆనందం నిండాలని ఎల్లమ్మ తల్లిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం. అలాగే ప్రాణాలను పణంగా పెట్టి తాటి చెట్లపై శ్రమించే గీత కార్మికులు ప్రమాదాలకు గురికాకుండా ఆయురారోగ్యాలతో ఉండాలని, శాత్రాజుపల్లి ప్రజలందరూ సుఖశాంతులు, ఐకమత్యంతో జీవించాలని అమ్మవారి ఆశీస్సులు కోరుకుంటున్నాం. అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు సుదవేని నరేష్ గౌడ్, కార్యదర్శి నాగుల హరీష్ గౌడ్, క్యాషియర్ విక్కుర్తి బాబు గౌడ్, అలాగే సంఘ సభ్యులు మరియు యువకులు పాల్గొన్నారు. రైతన్న కష్టానికి ఫలితం దక్కాలి. ఎల్లమ్మ తల్లి కరుణించి సమృద్ధిగా వర్షాలు కురిపించాలి. ప్రతి పొలం పచ్చగా కళకళలాడాలి. గీత కార్మికులు క్షేమంగా ఉండాలి. శాత్రాజుపల్లి పై ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి. అని సర్దార్ సర్వాయి పాపన్న యువజన సంఘం తరఫున కోరుతున్నాము.

## అమ్మవారికి ఆషాడ మాస బోనాల సమర్పణ



**మల్లాపూర్, జులై 19 (విజన్ ఆంధ్ర):**
మండల కేంద్రంలో ఉన్న శ్రీ కనక దుర్గా ఆలయ ప్రాంగణంలో ఆదివారం ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆషాడ మాస బోనాల కార్యక్రమన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమన్ని ప్రారంభించారు. అనంతరం దుర్గాదేవి అమ్మవారికి 74మంది భక్తులు బోనాలు సమర్పించి మొక్కులు చెలించుకున్నారు. ఆలయ ప్రతిస్థాపన వారోత్సవల సమయంలో ప్రారంభించిన భవాని డిపాజిట్ (శాశ్వత సభ్యత్వ నిధి )కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 14 మంది భక్తులు విరాళలలుగా అందించిన డబ్బులను బ్యాంక్ లో రూ,, ఒక్క లక్ష రూపాయలను అమ్మవారి సేవ సమితి పేరు పై డిపాజిట్ చేసి సర్పంచ్ చేతులమీదుగా డిపాజిట్ చేశార్లు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, వార్డు సభ్యులు,కమిటి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## మహిళ మెడలోని మూడు తులాల పుస్తేల తాడు చోరీ

**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూలై 19 (విజన్ ఆంధ్ర బ్యూరో):**
సిరిసిల్ల పట్టణంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న ఓ మహిళ మెడలోని సుమారు మూడు తులాల బంగారు పుస్తేల తాడు గుర్తుతెలియని వ్యక్తులు అపహరించిన ఘటన ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేటకు చెందిన మారోజు పల్లవి తన తల్లిగారి స్వగ్రామమైన వెంకటాపూర్‌కు వెళ్లేందుకు పాత బస్టాండ్‌లో కామారెడ్డి వైపు వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కారు. బస్సు కొత్త బస్టాండ్ సమీపానికి చేరుకున్న సమయంలో తన మెడలో ఉన్న బంగారు పుస్తేల తాడు కనిపించకపోవడంతో ఆమె ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు. బస్సులో ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని గుర్తుతెలియని వ్యక్తులు పుస్తేల తాడును చోరీ చేసి ఉంటారని బాధితురాలు అనుమానం వ్యక్తం చేశారు. వెంటనే బస్సును ఆపించి పోలీసులకు సమాచారం అందించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సిరిసిల్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు సేకరిస్తూ, అనుమానితులను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంగా రద్దీగా ఉండే ఆర్టీసీ బస్సులు, ప్రజా రవాణా వాహనాల్లో ప్రయాణించే సమయంలో బంగారు ఆభరణాలు ధరించిన వారు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.

# ఘనంగా పోచమ్మ తల్లీ బోనాలు

**జగిత్యాల,ఆర్ సి జూన్ 19(విజన్ ఆంధ్ర )**
జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కుల బాంధవులు ఘనంగా బోనాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతలు నెత్తిన బోనమెత్తుకోని గ్రామంలోని ప్రధాన వీధులగుండ డిజే చప్పుళ్ళు, డప్పు చప్పుల్లా నడుమ శోభయాత్ర నిర్వహించారు. అనంతరం పోచమ్మ తల్లీ ఆలయానికి చేరుకొని తమతో తెచ్చిన బోనం గూడానాన్ని అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారూ, రాక్షసుని వేశాధారణ బోనాల ఉత్సవానికి ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. చిన్నారుల నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య, గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్, మాజీ సర్పంచ్ బోల్లే గంగారాం, మాజీ ఎంపిటిసి కర్నె భూమారెడ్డి, పద్మశాలి సంఘం నాయకులు పిన్నంశెట్టి సదానందం, కొక్కుల గణేష్, రాపల్లి రవి, గాజెంగి రమేష్, గంగాధర్, దీకొండ రమేష్, రాజన్న, శ్రీను, సురేష్, రాము, భాస్కర్ తో పద్మశాలి కులబంధవులు, నాయకులు, మాతలు పాల్గొన్నారు.



## సుడా చైర్మన్ బీసీలకే ఇవ్వాలి దొగ్గలి శ్రీధర్

**కరీంనగర్ జులై 19 విజన్ ఆంధ్ర**



సుడా చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలని జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకుడు దొగ్గలి శ్రీధర్ డిమాండ్ చేశారుఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీకృత సమావేశానికి వచ్చిన జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌లకు ఆయన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొగ్గలి శ్రీధర్ మాట్లాడుతూ పార్టీ అంతర్గత సమీకరణాల కోసం ఇతరులకు ఇచ్చే ఆలోచన ఉంటే ఈ పదవిని విద్యాసంస్థల చైర్మన్‌కు కాకుండా వేరే వారికి ఇవ్వాలని కోరారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలను వాడుకుని, ఆ తర్వాత బీసీ సంఘాల నాయకులను ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించారు. సుడా చైర్మన్ పదవిని అభివృద్ధి చేసే బీసీ నాయకుడికే ఇవ్వాలని విజ్ఞప్తి చేశారుదీనిపై మంత్రులు సానుకూలంగా స్పందిస్తూ కరీంనగర్ గడ్డ బీసీలకు అడ్డా తప్పకుండా సుడా చైర్మన్ పదవి బీసీలకే కేటాయిస్తాముఅని హామీ ఇచ్చారు.

## పోచమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

**వేములవాడ ఆర్ సి జూలై 19 (విజన్ ఆంధ్ర)**



వేములవాడ పట్టణంలోని రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో కలిసి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పండుగ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసి, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అవసరమైతే ఇందులో పాల్గొన్న ఇతర నాయకుల పేర్లను కూడా జోడించి మరింత వివరంగా వార్త రూపొందించగలను.

## మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులను ఘనంగా సత్కరించిన కృషి విజ్ఞాన కేంద్రం

**రామగిరి జులై 19(విజన్ ఆంధ్ర )**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామంలో జరిగిన మంథని బ్లాక్ కాంగ్రెస్ కార్యక్రమంలో, కృషి విజ్ఞాన కేంద్రం భద్రతా సిబ్బంది మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి రొడ్డ బాపన్న పటేల్, కమాన్‌పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఎస్. అన్వర్ మాజీ ఎంపీపీ అరెల్లి దేవాక్క కొమురయ్య, రాజాపూర్ సర్పంచ్ పుల్లెల భాగ్యలక్ష్మి కొమురయ్య రత్నాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



విజన్ ఆంధ్ర
ESTD : 1999
తెలుగు దినపత్రిక
సోమవారం 20 జూలై 2026

# ..రేవంత్ రెడ్డికి రాజకీయ కోసం తప్ప నిర్మాణాత్మకంగా ఆలోచన లేదు



**సారంగాపూర్ జులై 19(విజన్ ఆంధ్ర ).**
సారంగపూర్ మండలం రేచపల్లి గ్రామంలో పత్రిక సమావేశంలో పాల్గొన్నారు. మాజీ మంత్రి దీ=వా పార్టీ జనరల్ సెక్రెటరీ తాటిపర్తి జీవన్ రెడ్డి గారు.యువజన నాయకుడు జీవన్ రెడ్డి గారు మాట్లాడుతూ...రేవంత్ రెడ్డికి రాజకీయ కోసం తప్ప నిర్మాణాత్మకంగా ఆలోచన లేదు రాష్ట్రంలో హెలినో కరువు ప్రభావానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిబాధ్యత వహించాలి ాతావరణ శాఖ వారు గత ఆరు నెలల నుండి హెచ్చరిస్తున్నారు వాతావరణ శాఖ హెచ్చరించినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పరిగణలోకి తీసుకోకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు మనకున్న ఏకైక నీటి లభ్యత ప్రాణహిత నది వాటిని ఎగువకు తరలించి రాష్ట్రానికి వినియోగంలోకి తేవాలి దానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి ఎన్ డి ఎస్ ఏ అనేది మరమ్మత్తులు చేసే వరకు మేడిగడ్డ ఉపయోగించవద్దు నీటి నిల్వ చేయవద్దు అని చెప్పింది కానీ అన్నారం సుందిళ్ళకు తగు జాగ్రత్త తీసుకుంటూ వినియోగించుకునే ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వం చేయలేదు ఇది ఎత్తిపోస్తే కేసీఆర్ కు పేరు వస్తుంది అనే ఈర్ష ద్వేషాలతోని ఉన్న అవకాశాలను వినియోగించుకోవడం లేదు నీ గురువు చంద్రబాబు నాయుడు గారు పోలవరం ప్రాజెక్టుకు కాపర్ డ్యాం కట్టి నీటి నిలుపుదల చేశాడు రాహుల్ గాంధీ మెప్పు కొరకు ఫుట్బాల్ మ్యాచ్ కి 100 కోట్లు పెట్టారు ఈ కాపర్ డ్యాంకు 10 కోట్లు అయితే సరిపోతుంది హెలినో రెండు సంవత్సరాలు ఉంటుంది ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకోవాలి నీటి లభ్యత లేదంటే ఆరుతడి పంటలు పెట్టాలంటున్నారు ఎరువుల ధరలు రెట్టింపు అయినవి వ్యవసాయం కాదు తాగునీటికే సమస్య ఏర్పడుతుంది రాష్ట్రంలో విద్యుత్ ఉత్పాదన లేదు గ్రామాలలో గత వారం రోజుల నుండి రైతుల పరిస్థితి ఏంటి అంటే రాత్రి విద్యుత్ బందుపెట్టి ఉదయం ఇస్తున్నారు అది ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియడం లేదుత్రాగునీటికి సమస్య విద్యుతు కు సమస్య సాగునీటికి సమస్యనే ఉందిపది మాసాలు ప్రాణహిత నది జలాలు ప్రవహించే అవకాశం ఉన్నది రేవంత్ రెడ్డి నెగిటివ్ ధోరణి వదలాలి పాజిటివ్గా ఆలోచన చేయాలిఇప్పటికైనా కాపర్ డ్యాం నిర్మాణం చేయండి కాపర్ డ్యాం నిర్మాణం ఆలోచన లేకుండా పంట మార్పిడి దీర్ఘకాలిక పంట సన్న వడ్లు పెట్టాలి అన్నారు ప్రభుత్వం ఎప్పుడైతే సన్న వడ్లు పెట్టాలని చెప్పిందో అప్పుడే హెలినో హెచ్చరికలు వచ్చాయివరిసాగు చేసే పరిస్థితి ఉందా సగం కూడా యాత అయితలేదు రాష్ట్రంలో క్రాఫ్ హాలిడే డిక్లరేషన్ చేసే పరిస్థితి వచ్చింది క్రాఫ్ హాలిడే డిక్లేర్ చేసి ఎకరానికి 20,000 ఇవ్వాలి హైదరాబాద్ డ్రింకింగ్ వాటర్ ఆలోచన ఉందా రెండు నెలల్లో హైదరాబాద్ ఖాళీ అవుతుంది నేను రాజకీయం కోసం చెప్పడం లేదు నా అనుభవంతో చెబుతున్నా పంటల బీమా ఊసే లేదు సీఎం గారు కేసీఆర్ గారి పేరు ఎత్తకుండా ఒక్క రివ్యూ చేయలేదు అని అన్నారు ఈ కార్యక్రమంలో. సర్పంచులు రమేష్,బుక్య భారతి చిరంజీవి, మాజీ సర్పంచ్ అజ్మీరా శ్రీ లత శ్రీనివాస్, తేలు రాజు, కొలువుల రమణ,రాంచంద్ర రెడ్డి,ప్రసాద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బేర మహేష్,నర్సింహా రెడ్డి, ఆనంద్ రెడ్డి, జగన్,మల్లేశం, సతీష్ గౌడ్, రవి, రాయమల్లు, గంగమల్లు,పురుషోత్తం, మదన్,బాస మల్లేశం తదితర నాయకులు పాల్గొన్నారు

# కొండగట్టు అంజన్న చెంత మాజీ ఎస్ఈసీ పార్థసారథి..



**రాష్ట్ర ప్రజలు, రైతాంగం బాగుండాలని ప్రత్యేక పూజలు**

**మల్యాల, జూలై 19 (విజన్ ఆంధ్ర):**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన జగిత్యాల జిల్లా కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని తెలంగాణ రాష్ట్ర మాజీ ఎన్నికల కమిషనర్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి సి. పార్థసారథి ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. పార్థసారథి దంపతులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వేద పండితులు వారి గోత్రనామాలతో అర్చన చేసి, స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం దేవస్థానం ఈవో ఎస్. అంజనారెడ్డి, మాజీ ఎస్ఈసీ పార్థసారథిని శాలువాతో ఘనంగా సత్కరించి స్వామివారి జ్ఞాపికను బహూకరించారు. ?రైతాంగం సుభిక్షంగా ఉండాలి: పార్థసారథి దర్శనానంతరం పార్థసారథి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని ఆంజనేయస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండి రైతాంగం సుభిక్షంగా ఉండాలని మొక్కుకున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత వానాకాలం సీజన్‌లో రైతులందరూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలను పాటిస్తూ సాగు పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా తాను గతంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన రోజులను, ఈ ప్రాంతంతో ఉన్న అనుబంధాన్ని ఆయన గుర్తుచేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ హరిహరనాథ్, మల్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్.సూపరింటెండెంట్ సునీల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దోస్తును సద్వినియోగం చేసుకోవాలి. ప్రిన్సిపాల్ .ప్రొఫెసర్.వి .విజయలక్ష్మి.

**గంభీరావుపేట జూలై 19 (విజన్ ఆంధ్ర)**




రాజన్న సిరిసిల్ల జిల్లా, గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దోస్తు ద్వారా చేరడానికి స్పెషల్ ఫేస్ కల్పించడం జరిగింది .ఈ చివరి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి .విజయలక్ష్మి ఆదివారం తెలిపారు. శుక్రవారం ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ స్పెషల్ ఫేస్ ద్వారా డిగ్రీలో చేరే విద్యార్థులు ఈనెల 20 నుండి 26వ తేదీ వరకు 400 రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని గంభీరావుపేట డిగ్రీ కళాశాలలో ఆప్షన్ పెట్టుకోవాలన్నారు.ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు ఈ సంవత్సరం డిగ్రీలో చేరడానికి ఇదే చివరి అవకాశం అని తెలియజేశారు. బీకాం విద్యార్థులు బి ఎఫ్ ఎస్ ఐ గ్రూపును ఎంచుకున్నట్లయితే సులువుగా ఉద్యోగాలు పొంది జీవితంలో స్థిరపడవచ్చు అని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాల గంభీరావుపేటలో 9492556586. నెంబరును సంప్రదించాలని కోరారు.

# పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**వేములవాడ, జూలై 19 (విజన్ ఆంధ్ర):**
ఆషాఢ మాస బోనాల మహోత్సవాల సందర్భంగా వేములవాడ పట్టణ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అమ్మవారి దయాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. రైతులకు సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.


# పోతుగల్‌లో పేద కుటుంబాలకు ప్రభుత్వ ఆర్థిక చేయూత..

**9 మంది లబ్ధిదారులకు రూ.2.06 లక్షల చెక్కుల పంపిణీ**

**ముస్తాబాద్, (విజన్ ఆంధ్ర)**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని పోతుగల్ గ్రామ సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయ చెక్కులను లబ్ధిదారులకు సర్పంచ్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మొత్తం రూ.2,06,000 విలువైన చెక్కులను 9 మంది లబ్ధిదారులకు అందజేశారు.బండారి బాలయ్యకు రూ.40,000, పుట్ట లక్ష్మికి రూ.25,000, వంగ లక్ష్మికి రూ.25,000, జంగ రాజనర్సమ్మకు రూ.24,500, నీరటి చంద్రయ్యకు రూ.22,500, అనమేని లక్ష్మికి రూ.22,000, వంగపల్లి బాలయ్యకు రూ.20,500, చెప్పాల రేఖకు రూ.20,000, తలారి మణమ్మకు రూ.6,500 చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ పెద్దిగారి యాదమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు.అందిన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు తమ కుటుంబ అవసరాలకు వినియోగించుకొని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పోతుగల్ గ్రామశాఖ అధ్యక్షుడు అనమేని రాజు, మాజీ ఎంపీటీసీ కేసుగాని రాజయ్య, కాంగ్రెస్ పార్టీ ఎన్ఆర్ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్, సీనియర్ నాయకులు మామిండ్ల ఆంజనేయులు, మెరుగు కిరణ్ కుమార్, కేసుగాని చంద్రమౌళి, మాచర్ల బాలయ్య, రవి, అనమేని అంజయ్యతో పాటు గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గంభీరావుపేట మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా నిమ్మల తిరుపతి గౌడ్ కు నియామక పత్రం అందజేత



**గంభీరావుపేట రాజన్న సిరిసిల్ల జిల్ల(విజన్ ఆంధ్ర) జూలై 19**
గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నిమ్మల తిరుపతి గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎంపిక చేస్తూ ఆమోదించిన తీర్మాన పత్రాన్ని ఆదివారం కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల జిల్లా డిసిసి అధ్యక్షులు శ్రీ సంగీతం శ్రీనివాస్ అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ, మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నిమ్మల తిరుపతి గౌడ్‌కు సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయాలని పిలుపునిచ్చారు.నిమ్మల తిరుపతి గౌడ్ మాట్లాడుతూ, పార్టీ అధిష్ఠానం మరియు జిల్లా నాయకత్వం తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రతి కార్యకర్తను కలుపుకొని పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.